క్లుప్తంగా

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో



రిజిస్టర్లు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చందునాయక్

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని గురువారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చందునాయక్ తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున డ్రై డే పాటించాలని, పరిసరాల శుభ్రతపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఫీవర్ సర్వే చేపట్టి మందులు పంపిణీ చేయాలన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటిపరీక్షలు చేస్తున్న వైద్యులు

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆర్‌బీఎస్‌కే వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలున్న విద్యార్థులకు కళ్లద్దాలు అందిస్తామని డాక్టర్ సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అక్షయ్, జలందర్, హెచ్‌ఎం జీవన్‌రెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విరాసత్‌పై రెండోరోజు ఆర్డీవో విచారణ



విచారణ చేస్తున్న ఆర్డీవో రమేశ్‌బాబు

శంకరపట్నం: విరాసత్‌పై హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం విచారణ చేశారు. మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి వీరారెడ్డి ఆరునెలల క్రితం చనిపోయాడు. ఆయన భార్య జమున 30 ఏళ్లుగా వేరుగా ఉంటోంది. వీరారెడ్డి చనిపోయి ఆరునెలలైతే జమున గోదావరిఖనిలో తొమ్మిదేళ్లుగా వితంతు పింఛన్ పొందుతున్న ఆధారాలను ఆర్డీవోకు మృతుడి అక్కలు, తమ్ముడు అందజేసిన విషయం తెలిసిందే. తల్లి శంకరమ్మతో వీరారెడ్డి నివసిస్తుండగా ఏనాడు పట్టించుకోని సుప్రజ, శ్రుతిలయ వీరారెడ్డి కూతుళ్లమని 2.30 ఎకరాల భూమిని విరాసత్ చేసుకున్నారని, దాన్ని రద్దు చేసి భూమిని శంకరమ్మ పేరిట చేయాలని మృతుని నలుగురు అక్కలు, సోదరుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్డీవో రెండు రోజులుగా విచారణ చేస్తున్నారు. విరాసత్ చేసుకున్న సుప్రజ, శ్రుతిలయలను తహసీల్దార్ కార్యాలయంలో విచారించిన ఆయన నివేదికను కలెక్టర్‌కు అందిస్తామన్నారు.

సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి



నరసింహరాజును సన్మానిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహరాజు అన్నారు. పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి బూత్‌లో 200 పైచిలుకు నమోదు చేయించాలని సూచించారు. అనంతరం నాయకులు నరసింహరాజును శాలువాతో సన్మానించారు. నాయకులు రమేశ్, సాంబయ్య, శ్రీనివాస్, ఎండీ.షఫీఖాన్, శ్రీధర్‌రెడ్డి, పవన్‌రెడ్డి, రాంబాబు, గోపాల్, బాపురెడ్డి, సమ్మయ్య, పాల్గొన్నారు.

బీసీ కులగణన చేయాలి

సైదాపూర్: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీ కులగణన చేయాలని బీజేపీ బీసీ మోర్చా మండల అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్, సీర్ల సతీశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా కులగణన చేసి, సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ పదవికి పదో తరగతి విద్యార్హత నిబంధన పెట్టాలని, ముగ్గురు పిల్లల జీవో తొలగించాలని, గ్రామాల అభివృద్ధికి ఒక విద్యావంతుడు సర్పంచ్‌గా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వం ఆలోచించి విద్యార్హత తప్పనిసరి చేయాలని కోరారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

హుజూరాబాద్: విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించారు. తల్లిదండ్రులు పిల్లలను ఆటలకు ప్రోత్సహించడం లేదని కొంతమంది పిల్లలు ఇండోర్ గేమ్స్, సెల్‌ఫోన్‌లకు మాత్రమే పరిమితమవుతున్నారని, క్రీడలతో శారీరక, మానసికోల్లాసంతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చాన్నారు. అండర్-14, 17 కబడ్డీ, ఖోఖో పోటీలు శనివారం జరుగుతాయని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, హెచ్‌ఎం సమ్మయ్య, సత్య ప్రసాద్, భాగ్యలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సీఐ తిరుమలగౌడ్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు అంబేద్కర్ చౌరస్తా నుంచి 1 కే రన్ చేపట్టగా ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతి వెలిగించారు. హాకీ దిగ్గజ ఆటగాడు మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజుపురస్కరించుకొని క్రీడా దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రిన్సిపాల్ గీతాషాజు, డైరెక్టర్స్ షాజుథామస్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, పీఈటీలు రాజిరెడ్డి, సొల్లు సారయ్య, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన స్టంప్స్ బాక్స్ క్రికెట్ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, టౌన్ సీఐ తిరుమల్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



శంకరపట్నం: గెలుపొందిన బహుమతులతో తాడికల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

జమ్మికుంట: పట్టణంలోని బాలుర పాఠశాల మైదానంలో మండల స్థాయి క్రీడోత్సవాలను తహసీల్దార్ రమేశ్‌బాబు, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ అయాజ్, ఎంపీడీవో భీమేశ్ ప్రారంభించారు. ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజు, భాస్కర్, మండల్ నోడల్ ఆఫీసర్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఎస్సై రవి 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, మెడల్స్ అందించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, మాధవి, టీచర్లుపాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని గర్షకుర్తి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సరస్వతి విద్యాలయం విద్యార్థులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. లయన్స్‌క్లబ్ సభ్యులు రాజశేఖర్, శ్రీనివాస్,అనిల్, మల్లికార్జున్, హెచ్‌ఎం శశికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మోహన్‌రావు ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో విజయ్‌కుమార్ హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్నిరకాల వసతులు కల్పిస్తుందని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు టీ షర్ట్, ట్రైం, బెల్ట్‌లు అందిస్తామని ప్రకటించారు. హెడ్‌మాస్టర్ సొంత ఖర్చులతో విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు.



జమ్మికుంట: క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు



హుజూరాబాద్: క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న సీఐ తిరుమల్‌గౌడ్



గంగాధర: గెలుపొందిన బహుమతులతో గర్షకుర్తి విద్యార్థులు, లయన్స్ సభ్యులు

గుండ్లపల్లి పంచాయతీని విభజించొద్దు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు విన్నవించిన గ్రామస్తులు

గన్నేరువరం: గుండ్లపల్లిని రెండు గ్రామ పంచాయతీలు విభజించొద్దని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రాస్తులు విన్నవించారు. గ్రామంలో రంగనాయక ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి ఎమ్మెల్యే గురువారం గుండ్లపల్లికి చేరుకున్నారు. ఈసమయంలో ప్రభుత్వం గుండ్లపల్లి స్టేజీగా గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయడం ఏంటని, దీనివల్ల గుండ్లపల్లి స్వరూపం కోల్పోతోందని, గతంలో విభజించే ప్రయత్నం చేస్తేనే అడ్డుకోవడం జరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామ పంచాయతీ విభజన జరగకుండా చూడాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. విభజన పరిస్థితిపై చర్చించి సాధ్యాసాధ్యాలపై తన వంతు ప్రయత్నం చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, వంగాల సత్యరానాయణరెడ్డి, కాల్వ కొమురయ్య, నర్సింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



రంగనాయక ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

సంక్షిప్త వార్తలు

- **మున్నూరుకాపులు తరలిరావలి**

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని శ్రీదుబ్బమల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణలో సెప్టెంబర్ 1న నిర్వహించే మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనానికి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని మున్నూరుకాపు సంఘం నాయకులు పొనగంటి మల్లయ్య, పొనగంటి సంపత్‌లు పిలుపునిచ్చారు. దేవాలయంలో ఆవరణలో గురువారం స్థల పరిశీలన చేసి, కరపత్రం ఆవిష్కరించారు.

- **వక్తృత్వ పోటీలో ద్వితీయ స్థానం**

జమ్మికుంట: వక్తృత్వ పోటీల్లో పట్టణానికి చెందిన వలిపిరెడ్డి మనశ్విత ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో గురువారం రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి భవన్ అధికారుల చేతుల మీదుగా పురస్కారం అందుకుంది. విజ్ఞాన్ స్కూల్ చదువుతున్న మనశ్విత ద్వితీయ బహుమతి గెలుచుకోవడం పట్ల పట్టణ ప్రముఖులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

- **చదువుపై దృష్టి పెట్టాలి**

హుజూరాబాద్: విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. పట్టణ శివారులోని బోర్నపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.

- **కాటమయ్య రక్షణ కవచంపై శిక్షణ**

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట, తిర్మలాపూర్ గ్రామాల్లో గురువారం గీత కార్మికులకు కరీంనగర్ జిల్లా మద్యపాన నిషేధాధికారి పి.శ్రీనివాస్‌రావు ఆదేశాలతో సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

- **ప్రభుత్వ భూమిని రక్షించాలని వినతి**

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్ అన్నారు. గురువారం జమ్మికుంట తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

- **నగురంలో వైద్య శిబిరం**

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో నగురం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 78 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితుల రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

- **వాగులో వ్యర్థాలు వేస్తే జరిమానా**

శంకరపట్నం: కేశవపట్నం వాగులో మాంసం వ్యర్థాలు వేస్తే రూ.15వేల జరిమానా విధిస్తామని ఎంపీడీవో కృష్ణప్రసాద్ అన్నారు. కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం చికెన్, మటన్ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. వాగులో చికెన్, మటన్ వ్యర్థాలు వేయడంతో ముత్తారం రామసముద్రం చెరువు నీరు కలుషితమవుతుందని ముత్తారం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు డీఆర్‌వోకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యాపారులకు పలు సూచనలు చేశారు.

- **అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు**

హుజూరాబాద్: పట్టణంలోని లాడ్జీలతోపాటు బస్టాండ్, ఇతర ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి సీఐ తిరుమల్‌గౌడ్, పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు తనిఖీలు నిర్వహించామని సీఐ తెలిపారు.

- **సైబర్ నేరాలపై అవగాహన**

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్‌నేరాలపై కేశవపట్నం ఎస్సై రవి గురువారం అవగాహన కల్పించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికి చెందిన పొలవేని ఓదెలు సెల్‌ఫోన్ పోయిందని సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. ఫోన్‌ను రికవరీ చేసి గురువారం బాధితుడికి అప్పగించామని ఎస్సై తెలిపారు.

- **ఇసుక ట్రాక్టర్లు పట్టివేత**

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తి గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామని ఎస్‌ఐ నాంపల్లి రాజ్‌కుమార్ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కొత్త చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామం వద్ద ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్, యాజమానిపై కేసు నమోదు చేశామని సీఐ రవి తెలిపారు.

- **యువజన కాంగ్రెస్ నాయకుల నిరసన**

హుజూరాబాద్: అంబేద్కర్ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్‌లో చిక్కుకొని రాష్ట్రానికి చెడ్డ పేరును తీసుకొచ్చారన్నారు. శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు.

- **విజయవంతం చేయండి**

గన్నేరువరం: సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న అన్నిజిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసనల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో అధిక సంఖ్యలో పాల్గొనాలని టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం గుండ్లపల్లిలో మాట్లాడారు.

ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలో తెలుగు భాషా దినోత్సవం




గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్ రమేశ్, లెక్చరర్స్

జమ్మికుంట: ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రమేశ్ అధ్యక్షతన తెలుగు విభాగం అధ్యాపకురాలు డాక్టర్ శ్యామల ఆధ్వర్యంలో గురువారం తెలుగు భాషా దినోత్స వం నిర్వహించారు. తెలుగు వ్యవహారిక భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళి అర్పించిసేవలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ డా. ఓదేలుకుమార్, అధ్యాపకులు గణేష్, కిరణ్‌కుమార్, మాధవి, ఉమాకిరణ్, రవి, శ్రీని వాస్‌రెడ్డి, రవీందర్, సుష్మ, రవిప్రకాశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో తెలుగుభాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి,అనంతరెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

జితేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యేలు లక్ష్మణ్‌కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ, తదితరులు

తిమ్మాపూర్: మండలంలోని కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఇనుకొండ జితేందర్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వెంట కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం



పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకువస్తున్న మాజీ సర్పంచ్ మానస దంపతులు

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ గుండి మానసప్రవీణ్, మాజీ ఎంపీటీసీ మడ్డి శ్యాంసుందర్‌గౌడ్ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. కల్యాణోత్సవం వేదపండితులు కండ్లకుంట వేణుగోపాలచార్యులు, సౌమిత్రి రామానుజచార్యులు, రాచకొండ సాయికృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు దేవాలయాభివృద్ధి కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాంపూర్ గ్రామంలోని కొత్త దయానగర్ కాలనీ రైస్‌మిల్లు సమీపంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. చెట్ల కొమ్మలు ట్రాన్స్‌ఫార్మర్‌ను కమ్మేస్తున్నాయి. దారి, ట్రాన్స్‌ఫార్మర్ కానరావడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీందర్, విద్యుత్‌శాఖ అధికారి, ఫోన్ నంబర్: 94408 11452

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..

12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు

జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)- లక్నో జంక్షన్ టూ ఎంజీఅర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న కళాకారులు, నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్ ఆధ్వర్యంలో గిద్దె గళం, గద్దర్ పురస్కార్ అవార్డ్స్ కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ విఠల్‌రావు(గద్దర్) ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ఈ నెల 30న గిద్దె రామనరసయ్య ఆధ్వర్యంలో గిద్దె గళం,గద్దర్ పురస్కార్ అవార్డ్స్ పేరుతో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో పురస్కారం, అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కవులు, కళాకారులు, రచయితలు , మేధావులు, ప్రజాసంఘాలు, ఉద్యమ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ హమాలీ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామ్రాజ్యం, ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభు, మహిపాల్ యాదవ్, గాయకులు మొగిలి, డప్పు కళాకారుడు జీడి సుధాకర్, శ్రీను, మోహన్, ఈదునూర్ లక్ష్మణ్, తిరుపతి, పోతారపు అశోక్, అంబాల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రుణమాఫీ సర్వే ప్రారంభం



చాకుంటలో సర్వే చేస్తున్న వ్యవసాయాధికారులు

చొప్పదండి: మండలంలోని చాకుంట, కొలిమికుంట గ్రామంలో గురువారం వ్యవసాయాధికారులు రుణమాఫీ సర్వే చేపట్టారు. రుణమాఫీ అమలు కాని రైతుల కుటుంబ వివరాలు, ఇతర అంశాలను అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ప్రియదర్శిని, ఏవో వంశీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



హోమం చేస్తున్న అర్చకుడు కిరణ్‌శర్మ

తిమ్మాపూర్: మండలంలోని ఇందిరానగర్‌లో సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉరుమండ్ల కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.